పతంగుల పండుగ వచ్చేసిందోచ్...

-నగరంలో జోరుగా పతంగుల విక్రయాలు
-వినియోగదారులతో కళకళలాడుతున్న హోల్‌సేల్ దుకాణాలు
-కుటీర పరిశ్రమలుగా పతంగుల అమ్మకాలు

హైదరాబాద్,జనవరి 8, ప్రభాతవార్త: పతంగుల సీజన్ ప్రారంభమైంది. నగరంలోని హోల్‌సేల్,రిటైల్ దుకాణాల్లో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రెండు మూడు రోజులుగా హోల కొసేల్ రిటైల్ దుకాణాల్లో కొత్తకొత్త వెరైటీ పతంగులతో కనువిందు చేస్తున్నాయి. పతంగుల కు నిజాం నవాబు కాలం నుండే పాతబస్తీలో ఆదరణ ఉంది. ప్రస్తుతం కంప్యూటర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చి ఎన్నోరకాల కొత్తకొత్త వినోద కార్య క్రమాలు,గేమ్స్ అందుబాటులోకి వచ్చినా నేటికీ పతంగుల ఆటకు ఏమాత్రం వన్నెతగ్గలేదు. చిన్నా పెద్ద తేడాలేకుండా అందరూ ఎగురవేస్తూ వినోదం పొందుతారనడంలో సందేహం లేదు. జనవరి మాసంలో ఏబిల్డింగ్ లోగానీ, మైదానంలోగానీ ఎటు చూసినా పతంగులనే ఎగురవేస్తుంటారు. సెప్టెంబర్ నుండి జనవరి వరకు వీటి వ్యాపారం జోరుగా సాగుతుంటుంది. అందుకోసం ఇప్పటి నుండే పదుల సంఖ్యలో కొత్తకొత్త వెరైటీలు మార్కెట్‌లోకి వచ్చేశాయి.

జోరుగా విక్రయాలు...

నగరంలో పతంగుల అమ్మకాలు జోరందుకున్నాయి ఏషాపులో చూసినా చిన్నపిల్లలు యువకులతో కళకళలాడుతున్నాయి. నగరంలోని వనస్థలీపురం, ఎల్‌బీనగర్, దిల్‌షుఖ్‌నగర్, అంబర్‌పేట్, రామాంతపూర్, మియాపూర్, బాలానగర్ సికింద్రాబాద్ ప్రాంతాల్లో క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి.రంగురంగుల విభిన్న మైన రీతిలో ఉన్న పతంగులను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. దారం,మాంజా,చర్కా,గోటీల వంటి సామాగ్రి పతంగుల దుకాణాల్లో విక్రయానికి ఉంచారు. పాఠశాల,కళాశాల విద్యార్థులకు త్వరలో సంక్రాంతి సెలవులు రానుండటంతో వారం రోజుల ముందుగానే గాలిపటాలను ఖరీదు చేస్తుండడంతో పతంగుల దుకాణాల వద్ద యువతీ, యువకులతో రద్దీ పెరిగింది. గత ఏడాదికన్న ఈఏడాది పతంగులు మాంజాలు ధరలు పెరిగినా కొనుగోలు మా త్రం తగ్గలేదని అమ్మకాందారులు తెలుపుతున్నారు.

కుటీర పరిశ్రమలుగా పతంగుల అమ్మకాలు..

పాతబస్తీలోని ఘాల్‌పేట్ ,బహదూర్ పురా, కాలాపత్తర్,హుస్సేనీఆలం, గుల్జార్‌హౌజ్,తలాబ్‌కట్ట, ప్రాంతాల్లోని ఇళ్లలోనే పతంగులను తయారు చేసిహోల్‌సెల్ దుకాణాలకు సరఫరా చేస్తారు.వారినుండి నుండి ఆర్డర్లు తీసుకొని ఇళ్లల్లో తయారు చేసి వారికి అందజేస్తారు.ప్రస్తుతం పదుల సంఖ్యలో కుటుంబాలు పతంగుల తయారీలో బిజీగా ఉన్నాయి. ఇక్కడ తయారయ్యే పతంగులు,మాంజాలను నగర ప్రజలతో పాటు వివిధ జిల్లాలకు,రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తుంటామని తయారీ దారులు తెలిపారు నగరంలో కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి వ్యాపారులు వచ్చి పాతబస్తీలోని హోల్‌సేల్ దుకాణాల్లో కొనుగోలు చేస్తుంటారు.

మాసబ్ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

తుర్కయంజాల్ జనవరి 8 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువులోని అక్రమ కట్టడాలను ఎఫ్ టి ఎల్ పరిధిని మరియు మాసబ్ చెరువులో మునిగిన ఇండ్లను అదేవిధంగా ఇంజాపూర్ పరిధిలోని గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ స్థలాలను , దీలాన్ ఖాన్ చెరువు పరిసర ప్రాంతాలను బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసబ్ చెరువు ను కబ్జా చేసిన వారిని కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు, ఎక్కడైతే చెరువులో అక్రమ కట్టడాలు చెరువు ఆక్రమం గురైన టు ఖచ్చితమైన ఆధారాలు సేకరించి ప్రభుత్వం దగ్గర ఉన్న సర్వే మ్యాప్స్ పరిశీలించి ఇంకా మరిన్ని ఆధారాలతో చెరువును కబ్జా కాకుండా కాపాడుతామని. కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుర్క యంజాల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, హైడ్రా విచారణ అధికారి బాచిరెడ్డి, ఇరిగేషన్ డి ఈ ఈ చెన్నకేశవరెడ్డి , ఏ ఈ ఈ వంశి, బిక్షపతి, బొక్క వంశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ చింతల చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమణలు, చెరువు కబ్జాలను బుధవారం హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ పరిశీలించారు. బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పలువురు నేతలతో కలిసి చింతల చెరువు దగ్గర ఉన్న బహుళ అంతస్థుల భవనాలను పరిశీలించారు. చెరువు కబ్జా వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతల చెరువు వద్ద జరిగిన అక్రమణల గురించి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మేయర్ అజయ్‌యాదవ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు వివరించారు. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ త్వరలోనే ఫిర్యాదులపై సంయుక్త విచారణ చేసి వచ్చే నివేదిక ఆధారంగా తగు చర్యలు ఉంటాయని తెలిపారు. చెరువుల కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు కొత్త కిషోర్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, కుర్రి శివశంకర్, విక్రంగౌడ్, మేకల యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి : మేయర్ విజయలక్ష్మి

రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి.

యూసుఫ్‌గూడ, జనవరి 8, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు నిర్వహించి సంబంధిత అధికారులతో కలిసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవటం జరుగుతుందని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ సర్వే నెంబర్ 18లో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సబ్దార్‌నగర్ బస్తీలో డ్రైనేజీ, మంచినీరు, సీసీరోడ్లు, రాజీవ్ గాంధీనగర్‌లో భూగర్భడ్రైనేజ్, అల్లాపూర్ సర్వేనెంబర్ 18లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, పద్మావతినగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో అత్యధికంగా పేదలు నివసిస్తున్నారని వారందరికి తగిన విధంగా సౌక్యర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి మస్తాన్‌రెడ్డి, రవీందర్ ముదిరాజ్, నరసింహ యాదవ్, విఠల్‌రెడ్డి, కనయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించిన మేయర్ విజయలక్ష్మి

జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బుధవారం ఉదయం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. మూసాపేటలో స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బాలానగర్‌లో జరుగుతున్న నాలా పనులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం ఇచ్చారు. క్యూబా మజీద్ వద్ద మురికి నీటి కాలువ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

-కాలనీలు, బస్తీలు,రహదారుల శుభ్రతకు చర్యలు తీసుకోవాలి
- అధికారులకు జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ ఆదేశం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: పారిశుధ్య నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో బుధవారం శానిటేషన్ నిర్వహణ పై ఏ.ఎం.హెచ్.ఓలు, ఎస్.డబ్ల్యూ.ఎం డిప్యూటీ ఇంజనీర్లు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిళ్లలో శానిటేషన్ పనులు, చెత్త సేకరణ, పారిశుధ్య పనుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా నగరాన్ని స్వచ్ఛమైన, ఆకర్షనీయమైన పరిశుభ్ర నగరంగా రూపొందించేందుకు పని చేయాలన్నారు. ప్రజలను శుభ్రత పట్ల చైతన్య పరచాలన్నారు. నగరంలోని అన్ని కాలనీలు, బస్తీలు ప్రధాన రహదారుల శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యాపార సముదాయల వద్ద చెత్త పడేయకుండా ప్రతి షాప్ ముందు తప్పనిసరిగా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకునేలా దుకాణదారులను ప్రోత్సహించాలన్నారు. అట్టి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలను అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా కమర్షియల్ షాప్స్ ఉన్న ఏరియాలో క్రమం తప్పకుండా ఉదయం వేళలో తనిఖీలు చేయాలని ఏ.ఎం.హెచ్.ఓ లకు సూచించారు. డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోకుండా చెత్తను పడేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలను విధించాలని సూచించారు. ప్రతి రోజు జనరేట్ అవుతున్న చెత్తను సమర్థవంతంగా సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్ పై అవగాహన కల్పించి, వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఅండ్‌డి వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్ లను సందర్శించాలని తెలిపారు. నగర శుభ్రత కోసం అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములయ్యేలా చైతన్య పరచాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, ఏ.ఎం.హెచ్.ఓ లు, ఎస్.డబ్ల్యూ.ఎం అధికారులు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ తదితరులు

సిఎం సహాయనిధికి రూ.63.80 లక్షలు అందజేత

అత్తాపూర్ జనవరి8,ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్టాస్ జానయ్య బుధవారం ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్.చంద్రశేఖర్ రెడ్డి(ఐఎఫ్ఎస్)ని సచివాలయంలో కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణలో భారీ వర్షాలు ,వరదల వల్ల నష్టపోయిన వారి సహాయార్థం 63 లక్షల 80 వేల 138 రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోధన,బోధనేతర సిబ్బంది తమ ఒకరోజు వేతనాన్ని వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయనిధికి అందజేసినట్లు తెలిపారు.

హైదరాబాద్ వార్త

టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల్లో జిల్లా మొదటి స్థానంలో నిలవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం

మెహిదీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త : టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల్లో హైదరాబాద్ జిల్లా మంచి ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవడంతో పాటు, మెనూని ఖచ్చితంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్ వన్ మోర్ నగర్ లోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల 1ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని గుర్తు చేశారు. డైట్ చార్జీలు పెంచిన తరువాత నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. విద్యార్థులకు అందించే మెనూ లో ఇబ్బందులు తలెత్తితే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, ట్రంక్ బాక్స్, ట్రాక్స్ తదితర వస్తువులన్ని అందించామన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రత్యేక స్టడీ అవర్స్, స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో హైదరాబాద్ జిల్లా మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్ డి ఓ సాయిరాం, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్, స్థానిక నేతలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రయాణీకుల సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు మెట్రో వేదిక

-ముఖ్యమైన స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వెల్లడించిన మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి

గాలిపటాలను ప్రదర్శిస్తున్న ఎన్‌విఎస్‌రెడ్డి,కెవిబిరెడ్డిలు

గోషామహల్,జనవరి 8ప్రభాతవార్త: నిత్యం లక్షలాది ప్రయాణించే మెట్రోరైల్ ఇప్పుడు ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందిచబోతుందని, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా మెట్రోను అశ్రయిస్తూ ప్రయాణిస్తున్న అనేక మందిలో వివిధ, కళా,సాహిత్య,సాంస్కృతిక రంగాల్లో ఉన్న అభిరుచిని ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ఇవ్వనున్నట్లు మెట్రో ఇందుకు ఎజిబిఎస్ వంటి కొన్ని విశాలమైన స్టేషన్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకుగా తగిన స్లలం కేటాయించనున్నట్లు హెచ్ఎంఆర్ఎల్,హెచ్ఏఎంఎల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు.సంక్రాతి పండగను పురస్కరించుకుని ఎల్‌అండ్‌టి మెట్రో,హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థలు మి.టైం ఆన్ మెట్రోపేరుతో మూడు రోజుల పాలు విన్నూత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈమెట్రో పండుగను జెబిఎస్ మెట్రో స్టేషన్‌లో హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి,ఎల్‌అండ్ టి మెట్రో కెవిబిరెడ్డి ప్రారంభించారు.మెట్రో అంటేకేవలం కాంక్రీట్ గోడల నిర్మాణాలతో కూడిన ఒక రవాణా వ్యవస్థ మాత్రమే కాదని,ఇది హైదరాబాద్ జన జీవితాలతో ముడిపడి ఉన్న ఆత్మవంటిదని ఎన్‌విఎస్‌రెడ్డి తెలిపారు.హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగాతీర్చిదిద్దాలనన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలను దృష్టిలో పెట్టుకుని మెట్రో ద్వారా మరింత అభివృద్ధిచేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.కొన్ని ముఖ్యమైన స్టేషన్‌లో విశాలమైన స్థలాలను ప్రత్యేకహాబ్‌లుగా అంతర్జాతీయ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

-కొత్తకారిడార్లకు మెగా జంక్షన్లు: ఫేజ్-2పార్ట్-బిలోని ప్రతిపాధిత జెబిఎస్, శామీర్‌పేట్ 22కిలోమీటర్ల,ప్యారడైజ్ మేడ్చల్ 23కిలో మీటర్లు,మార్గాలకు ఉమ్మడిగా ఒక మెగా జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.రెండవ దశ పార్ట్ ఏ,ఐదు కారిడార్లకు సంబంధించిన ఇప్పటికే కేంద్రానికి పంపిన డిపిఆర్‌లను త్వరలో అమోదింప చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అనుమతులు రాగానే అ పనులుత్వరితగతిన ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు.ఈలోగా పాతనగరంలో భూసేకరణ చేస్తూనే,రోడ్డు విస్తరణకు, మెట్రో నిర్మాణానికి కూల్చివేతల పనులు త్వరలోనే చేపట్టనున్నట్లు ఎన్‌విఎస్‌రెడ్డి తెలిపారు. ఎల్‌అండ్ టి మెట్రోరైల్‌ఎండి కెవిబిరెడ్డి మాట్లాడుతూ మెట్రోరైళ్లలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అదనపు రైళ్లను కొనుగొలు చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నాని తెలిపారు.ఆర్డర్ ఇచ్చిన 18నెలల్లో కొత్త రైళ్లు వస్తాయని ఆయన తెలిపారు.అయితే ప్రయాణికులు ఇంకా క్రమశిక్షణ అలవర్చుకుంటే రద్దీ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు.మిట్రైం ఆన్‌మెట్రో ప్రచారంలో భాగంగా లఘు చిత్రాలను,నృత్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.అలాగేసంక్రాంతి సంబురాలు, ఈ ప్రచార కార్యక్రమం ప్రతిబింబించేలా రూపొందించిన మెట్రో రైలుని జెండా ఊపి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఒ.యూలో అంతర్జాతీయ సదస్సు

ఇండోనేషియా అధ్యాపకులు, ఒ.యూ అధ్యాపకులతో విసి.ప్రొ.కుమార్ మొలుగరం

తార్నాక జనవరి 8 ప్రభాతవార్త : రానున్న 20 ఏళ్లలో ఉన్నత విద్య భవిష్యత్తు, అవకాశాలు, సవాళ్లు, విద్యారంగంలో పెట్టుబడులు అనే అంశంపై బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం సదస్సు నిర్వహించింది. ఓయూ పరిపాలనా భవన్ సెనెట్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మొనాచ్ ఇండోనేషియాలో అధ్యాపకులు, బిజినెస్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎడ్వర్డ్ బకింగ్ హామ్ రెండు గంటల పాటు ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సంప్రదాయ విద్యా విధానాల మధ్య ఉన్న అంతరాలు, సవాళ్లు, అవకాశాలపై ఆయన స్పష్టమైన దృక్కోణాన్ని ఆవిష్కరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలు, సామర్థ్యాలను నిర్మించటంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యారంగంలో వస్తున్న మార్పులు, జనాభా పెరుగుదల, డిజిటల్ విద్య, మార్కెట్ కు అనుగుణంగా విద్యారంగంలో వ్యూహాత్మక పెట్టుపడులు, ఆయా దేశాల తీరుతెన్నులపై ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం విద్యారంగంలో ఓయూ అందిస్తున్న నాయకత్వాన్ని వివరించారు.విలువైన సమయాన్ని కేటాయించి విద్యారంగంలో అంతర్జాతీయ దృష్టి కోణాలపై విస్తృత ప్రసంగం, చర్చకు అవకాశం కల్పించిన ప్రొఫెసర్ ఎడ్వర్డ్‌కు ఓఎ స్డీ ప్రొఫెసర్ జితెంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియావిశ్వ విద్యాలయ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య స్పీకర్‌ను పరిచ యం చేశారు. ప్రపంచ స్థాయిలో ఉన్నత విద్యకు తన అపారమైన అనుభ వాన్ని, అందిస్తున్న సహకారాన్ని హైలైట్ చేసింది. డీన్ యూజీసీ, డైరెక్టర్ ఐక్యూఏసీ కార్యాలయ సహకారంతో జరిగిన సదస్సులో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త : జలమండలి పరిధిలోని హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఫోర్ బే, మిరాలం ఫిల్టర్ బెడ్స్ సెట్లింగ్ ట్యాంకులు, ఇన్‌లెట్ ఛానళ్లను శుభ్రం చేయనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈనెల 11వ తేది శనివారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు 12వ తేది ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఈ క్లీనింగ్ పనులు నిర్వహించనున్నారు. 24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా అంతరాయం ఏర్పడనుందని జలమండలి అధికారులు తెలిపారు. హసన్ నగర్, కిషన్ బాగ్, దూద్ బౌలి, మిస్రిగంజ్, పత్తర్ గట్టి, దారుల్ షిఫా, మొఘల్ పురా, జహానుమా, చందూలాల్ బరాదరి, ఫలక్ నుమా, జంగంమెట్. సరఫరాలో అంతరాయం కలిగే ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు సూచించారు.

చైన్ స్నాచింగ్ పాల్పడ్డ నిందితుడు అరెస్టు..

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త గొలుసు దొంగతనానికి పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు కూకట్‌పల్లి పోలీసులు. బుధవారం ఏసీపీ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంతో నిందితుడి వివరాలను వెల్లడించారు. కృష్ణాజిల్లా పామర్రుకు చెందిన కోటి సాయిరామ్ (23) బాలాజీ నగర్‌లో నివాసం ఉంటూ సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన వివేకానంద నగర్ కాలనీలోని ఓ మహిళ మెడలోంచి 8గ్రాముల బంగారు గొలుసును దొంగలించి పరారయ్యాడు. సదరు మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కూకట్ పల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కళ్ళు కప్పేందుకు నిందితుడు బాలానగర్ వైపు వెళ్లి అక్కడి నుంచి కెపిహెచ్బిలోని పలు ప్రాంతాల్లో తిరిగి బాలాజీ నగర్ చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. 180 సీసీ కెమెరాలను పరిశీలించి నిందితున్ని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు పోలీసుల విచారణలో పేర్కొన్నారు. గతంలో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి 8 గ్రాముల బంగారం, బైకును స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించారు. ఈ సమావేశంలో కూకట్పల్లి సిఐ ముత్తు, డీఐ వెంకటేశం సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో రౌడీ షీటర్‌కు జీవిత ఖైదు

అత్తాపూర్ జనవరి 8 ప్రభాతవార్త : హత్య కేసులో రౌడీ షీటర్ కు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. బుధవారం కేసు వివరాలను అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి వెల్లడించారు. 22.12.2014 నాడు అప్పటి రాజేంద్రనగర్ పిఎస్ (ప్రస్తుతం అత్తాపూర్) పరిధిలోని బరా ఇమామ్ దర్గా చింతల్ మెట్ ప్రాంతంలో ఓ వ్యక్తి హత్యకు గురవడంతో అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన ఎల్బీనగర్లోని నాలుగో అడిషనల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి డాక్టర్ కవిత నేరస్థుడు అయిన పహాడీ షరీఫ్ కు చెందిన ఉస్మాన్ హుస్సేన్ అలియాస్ మెంటల్ ఉస్మాన్ (34)కు జీవిత ఖైదు రూ. 1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఇన్స్పెక్టర్ వెంకటరామి రెడ్డి వెల్లడించారు.ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర ప్రసాద్, విచారణ అధికారిగా ఏసీపీ వెంకట్ రెడ్డి వ్యవహరించారు

కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం

దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నేతలు

అల్వాల్, జనవరి 8 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయంపై దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను నేతలు దహనం చేశారు. అల్వాల్ సర్కిల్ యువ మోర్చా నాయకుడు రాచూరి అనీల్ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం జరిగింది. మంగళవారం ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ పార్టీకి చెందిన కార్యాలయాలు, నాయకులుపై దాడులు చేయడం పట్ల అనీల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కొవాలే తప్ప దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తన నడవడికను మార్చుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న బిజెపి శ్రేణులు రోడ్డు ఎక్కాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మల్లిఖార్జున్ గౌడ్, శేఖర్, సంతోష్, కార్తీక్ గౌడ్, ఆంటోని రవి కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వందశాతం మౌలిక వసతులు కల్పించాం : కార్పొరేటర్

హైదర్షాకోట్‌లోని భాగ్యనగర్, భవాని కాలనీల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి దృశ్యం

నార్సింగి, జనవరి 8 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని 16.వ,వార్డు పరిధిలో వందశాతం మౌళిక వసతులు కల్పించామని కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. మంగళవారం భాగ్యనగర్, భవాని కాలనీల్లో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పుష్పారెడ్డి మాట్లాడుతూ 16.వ,వార్డులోని ప్రతీ అంతర్గత రోడ్డును సీసీ రోడ్డుగా మార్చామని, భూగర్భ డ్రైనేజి, మంచినీటి పైప్‌లైన్, వీధి దీపాలు, కరెంటు స్థంభాలు, కమ్యూనిటీ హాళ్లు ఇలా ప్రతీ ఒక్కటి పూర్తి చేయించామన్నారు. ఈ నెల 26.వ,తేదీ లోపు మిగిలిపోయిన 8.వీధి దీపాలు కూడా వేయిస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల బరిలో తొలిసారి నిల్చున్నా 16.వ,డివిజన్ ప్రజలు ఆశీర్వదించి, కార్పొరేటర్‌గా గెలిపించారని, వారిచ్చిన అధికారంతో వారి సమస్యలన్నింటిని పరిష్కరించానని తెలిపారు. ఎన్నికల వేళ స్థానికులకు ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పతకాలు 16.వ,వార్డు ప్రజలందరికి అందేలా నావంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పా శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నేత టింకురెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయం ఈవోగా అన్నపూర్ణ బాధ్యతల స్వీకరణ

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం సహాయ కమిషనర్ అన్నపూర్ణను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఈవోగా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఆలయం ఈవోగా పనిచేసిన రామాంజనేయులు కొమురవెల్లి ఆలయానికి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ఈ నెల 10న ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

గంగం రాంరెడ్డి ఘన నివాళి

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలాజీ నగర్ నివాసీ గంగం నర్సింహా రెడ్డి పెద్ద కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గంగం రాంరెడ్డి (36) గత నెల 25 తేదీ లండన్లో అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బుధవారం రాంరెడ్డి మృతదేహం నగరానికి చేరుకుంది. బాలాజీ జనగర్లోని వారి నివాసంలో రాంరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ చిన్న వయస్సులు మృతి చెందడం బాధకారం అన్నారు. రాంరెడ్డికి సంవత్సరం కిందటే కీర్తితో వివాహం జరిగింది. గత 8నెలల కిందటే రాంరెడ్డి లండన్కు వెళ్లాడని, అక్కడ అనారోగ్యం తో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, అడిక్మెంట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు..

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో ఇరుముడిలతో శబరియాత్రకు వెళ్లిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తి చేసుకొని, హరిహర సుతుని దర్శనం మేరకు బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఇరుముడిలతో స్వాములు శబరియాత్ర కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొని స్వాముల శబరియాత్ర ను ప్రారంభించారు. స్వాములు క్షేమంగా వెళ్లి స్వామి వారి దివ్య దర్శనం చేసుకోవాలని వినయ్ కుమార్ అన్నారు. ఎం.ఉమేష్ స్వామి నేతృత్వంలో స్వాములు బయలుదేరి వెళ్ళారు. వారిలో బండారి భారత్ గురు స్వామి, సుక్క యాదగిరి గురు స్వామి, చిర్ర యాదగిరి గురుస్వామి, విజయ్ కుమార్ గురు స్వామి, సాయి కృష్ణ గురు స్వామి, సిద్ధార్థ్ గురు స్వామి, చంద్రశేఖర్ గురు స్వామి, విఘ్నేష్ గురు స్వామి, సాయి కృష్ణ గురు స్వామి వెళ్ళారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు శ్రీ రత్న సాయి చంద్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఆకుల సురేందర్, నవీన్ కుమార్, నర్సింహ, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

పిఅండ్‌టీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నార్సింగి, జనవరి 8 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీలో దీర్ఘకాలంగా తిష్టవేసిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాలనీ వాసులు కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సోషల్ వర్క్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ నదీం, ప్రధాన కార్యదర్శి హఫీజ్‌ఖాన్‌లు మాట్లాడుతూ పిఅండ్‌టీ కాలనీ ఏబిసిడి, స్పెషల్ బ్లాక్‌లు 125.ఎకరాలలో విస్తరించి ఉన్నాయని, ఇక్కడ స్వీపింగ్ చేయడం లేదన్నారు. దీంతో దుమ్ము, చెత్త విపరీతంగా పేరుకుపోయిందని, పలితంగా స్థానికులు అనారోగ్యాలపాలవుతున్నారని తెలిపారు.

మణికొండలో మున్సిపల్ ఎన్నికల హామీలన్నింటిని పూర్తి చేశాం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నార్సింగి, జనవరి 8 ప్రభాతవార్త : గత మున్సిపల్ ఎన్నికల సమయంలో మణికొండ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేశామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌తో కలిసి 5.కోట్ల 6లక్షల 50.వేల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. 9.వ,వార్డు అల్కాపూర్ టౌన్‌షిప్ పార్కు-1 అభివృద్ధి కోసం రూ.కోటి 4.లక్షలు, 7.వ,వార్డులో రూ.50.లక్షలతో బాక్సు కల్వర్టు నిర్మాణం పనులు, వేంకటేశ్వర కాలనీలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పనులు, 6.వ,వార్డు అలిజాపూర్‌లో సెంట్రల్ లైటింగ్స్, 5.వ,వార్డు ఫ్రెండ్స్ కాలనీలో రూ.50.లక్షలతో సిసి రోడ్డు పనులు, 13.వ,వార్డు పోచమ్మ కాలనీలో కమ్యూనిటీ హాల్, లక్ష్మీనగర్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ చెప్పింది చేయడం, చేసేదే చెప్పడం కాంగ్రెస్ పార్టీ లక్షణమని వివరించారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు. 99.

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శాతం వరకు మౌళిక వసతులు కల్పించామని, ఇంకా ఎక్కడైనా ఏమైనా సమస్యలుంటే స్థానిక ప్రజలు మా దృష్టికి తీసుకు రావాలని, వెంటనే పరిష్కరిస్తామని ప్రకాశ్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రదీప్ కుమార్, వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి, నాయకులు యాలాల నరేష్, బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, కౌన్సిలర్ కావ్యశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గౌడ ఐక్యసాధన సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వల్లెరవికమార్‌గౌడ్, నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, బాలరాజుగౌడ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: గౌడ ఐక్యసాధన సమితి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జరింది. దీనికి మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, బిసి కమిషన్ సభ్యులు బాలలక్ష్మి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో గౌడకులస్తుల స్థితిగతులు, కల్లుకాంపౌండ్‌లపై దాడులు, పెండింగ్‌పనులు, ట్యాంక్‌బండ్‌పై సర్వాయిపాపన్న విగ్రహం, జనగామాజిల్లాకు పాపన్న పేరు వంటిఅంశాలపై చర్చించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీఆ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, గోపా అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, ఐలి వెంకన్నగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, ఎం.విరమణ, బబ్బూరి బిక్షపతి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మందాసు విజయరాణి, పచ్చిమాడ్ల మానసాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం : ఆశ్విని సుబ్బారావు

పేద విద్యార్థుల ఫీజులను పాఠశాల యాజమాన్యానికి అందజేస్తున్న ఆశ్విని సుబ్బారావు

శేరిలింగంపల్లి, జనవరి 8ప్రభాతవార్త

నిరుపేద విద్యార్థులకు ఎల్లప్పుడు తాను అండగా ఉండటంతోపాటు వారి విద్యకోసం తనవంతు కృషిచేస్తానని ఆశ్విని హెయిర్ ఆయిల్ సంస్థల ఛైర్మన్ ఆశ్విని సుబ్బారావు అన్నారు. చందానగర్ ప్రాంగణంలోని సరస్వతి విద్యా మందిర్‌లో తండ్రిని కోల్పోయిన విద్యార్థిని, విద్యార్థులకు. అదే విధంగా పేద విద్యార్థినీ,విద్యార్థులకు ఫీజుల వితరణ కార్యక్రమం జరిగింది. ఆశ్విని హెయిర్ అయిల్ సంస్థల ఛైర్మన్ ఆశ్విని సుబ్బారావు స్వయంగా పేదవిద్యార్థులకు, తండ్రిని కోల్పోయిన విద్యార్థిని,విద్యార్థులకు ఫీజుల నిమిత్తం తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా అశ్విని సుబ్బారావు మాట్లాడుతూ.. కాలం మారినప్పకిటీ ఎంత ఉత్తమ విధ్యనభ్యసించినప్పటికి మన మూలాలను, సంస్కారాన్ని మరిచిపోకూడదని ఆయన విద్యార్థులకు ఉద్యోదించారు. అనంతరం 30 విద్యార్థిని, విద్యార్థులకు 1లక్షా 50 వేల రూపాయల చెక్కును పేద విద్యార్థుల ఫీజుల నిమిత్తం సరస్వతి విద్యామందిర్ పాఠశాలకు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల శెక్రటరీ రఘునందర్‌రెడ్డి, కోశాధికారి నాగభూషణరావు, జాయింట్ శెక్రటరీ శ్రీరామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు రావాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు రావాలని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నేచర్ లైఫ్‌స్పేస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరగింది. కార్యక్రమంలో నేచర్ లైఫ్‌స్పేస్ ఛైర్మన్ ఫౌండర్ రమేష్ ముడు, కోఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ మేఘన రమేష్, ప్రెసిడెంట్ వినాయక్ ముడు, నగేష్, రాజశేఖర్, రవీందర్, సుగుణ పాల్గొన్నారు. ఈ సంవత్సరం అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

గాయని రేణుకకు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు

గాయని రేణుకకు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: పాటలోని సాహిత్యాన్ని తాను ఆస్వాదిస్తూ ప్రేక్షక మనోరంజకంగా పాడ గల ప్రజ్ఞా నిధి రేణుక అని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) నిర్వహణలో మధుర గాన మయూఖగా పేరు పొందిన గాయని రేణుకకు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ ప్రదానం చేసి వంశీ రామరాజు మాట్లాడారు. విఖ్యాత నటులు ఎన్‌టీఆర్, ఎఎన్ఆర్, సావిత్రి, జమున వంటి మహానటులు వంశీ సంస్థలకు ఎంతో ఆప్తులు అని, సావిత్రి డిసెంబర్ లోనూ మిగిలిన ముగ్గురు జనవరి లో మృతి చెందారనీ, వారి వర్ధంతి సందర్భంగా వారు నటించిన సినిమాలలోని పాటలతో స్వర నీరాజనం అర్పించారు. రేణుక సహా గాయకుడు వైఎస్ రామ కృష్ణ తో కలసి పలు పాటలు మధురం గానం చేశారు. సుధామయి వ్యాఖ్యానం సందర్భోచితంగా వుంది సుంకరపల్లి శైలజ , నటుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జై హనుమాన్ సినిమాలో హనుమంతుడి పాత్రపై కోర్టులో కేసు

సమావేశంలో హనుమంతుడి పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న మామిడాల తిరుమల్‌రావు

సైఫాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: మైత్రి మూవీస్ బ్యానర్‌పై తీసిన జై హనుమాన్ సినిమాలో హీరో రిషబ్‌శెట్టి నటించిన హనుమంతుడి పాత్ర రామాయణం లో హనుమంతుడిలా కాకుండా మానవ హనుమాన్ ముఖంను చూపిస్తూ వక్రీరించారని, పాత్రలో కేవలం రిషబ్ శెట్టి రూపం కనిపిస్తున్నదని, దీనిపై ఈ మేరకు నాంపల్లిలోని క్రిమినల్ కోర్టులో కేసు వేయడం జరిగిందని పలువురు న్యాయవాదులు తెలిపారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు మామిడాల తిరుమల్‌రావు, అరుంధతి, మాధవ్ బందికి మాట్లాడుతూ గత అక్టోబరు 30వ తేదీన జై హనుమాన్ సినిమా పోస్టర్‌ను సినిమా దర్శక,నిర్మాతలు ప్రశాంతవర్మ, నవీన్, రవిశంకర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్‌లో హనుమంతుడి రూపంకు బదులు హీరో రూపాన్ని చూపించడం జరిగిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తూ కోరుకు వెళ్ళడం జరిగిందని చెప్పారు. న్యాయ స్థానాల చట్టం ప్రకారం 299, 196 సెక్షన్‌ల కింద కేసు వేశామన్నారు. ఈ విధంగా చిత్రాలను, పోస్టర్‌లను రూపొందించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని, సామాజిక అసమ్మతికి దారి తీస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సినిమాలోని రిషబ్‌శెట్టి రూపాన్ని మార్చాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సెన్సార్ బోర్డు, ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళల్లో సృజనాత్మక శక్తి పెంపొందేందుకు ముగ్గుల పోటీలు దోహదం

చందానగర్‌లో ముగ్గులపోటీలలో పాల్గొన్న మహిళలు

శేరిలింగంపల్లి, జనవరి 8 ప్రభాతవార్త

మహిళలలో పోటీతత్వంతో పాటు సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ముగ్గులపోటీలు దోహదం చేస్తాయని కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు,గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ప్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ,ప్రొత్సహాతక బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా బుధవారం బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ కళాశాల నందు విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించటం జరిగింది. విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన అనంతరం మాజీ కార్పొరేటర్, కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ మాట్లాడుతూ.. పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులని అన్నారు. ముగ్గుల పోటీల వలన మహిళలల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసే అవకాశం ఉంటుందన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ల సంస్కృతి పెరిగిన క్రమంలో భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయన్నారు నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి ,సంప్రదాయాలను కొనసాగించేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత,అధ్యాపకురాళ్లు డాక్టర్ అనురాధ, ప్రజ్వల,జ్యోతిర్మయి,ఫ్రెండ్ స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వరలక్ష్మీ,అనూష తదితరులు పాల్గొన్నారు.

వైవిధ్యభరితం చాకలి ఐలమ్మ నాటక ప్రదర్శన

నాంపల్లి, జనవరి 8 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎంపిఏ రంగస్థల కళలశాఖ విద్యార్థులు అభ్యాస ప్రదర్శనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వీరనాటి చాకలి ఐలమ్మ నాటకాన్ని అత్యంత అద్భుతం, వైవిధ్యభరితంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. రంగస్థల కళలశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ.రాజు రచన, దర్శకత్వంలో ప్రదర్శింపబడిన ఈ నాటకంలో ఆయా పాత్రల్లో విద్యార్థులు జి.నేహాల్, ఆర్.వెంకటలక్ష్మణ్, బిహెచ్.కళ్యాణి, ఎస్ఎం. భాషా, కేశవకుమార్, లీలావతి, ఎస్‌కె.హర్షత్, కె.శ్రీకాంత్, బి.సాయికిరణ్, వేణుగోపాల్, టిఎస్.సుజాత, పవిత్ర, శ్రీకర్, గౌతమ్, రాఘవేంద్ర, శ్రీమంత్, రాణాప్రతాప్‌లు తమ తమ పాత్రలకు జీవంపోశారు. మేకప్ మల్లాది గోపాలకృష్ణ, లైటింగ్ రాజుబ్రదర్స్, సంగీత ఆర్.వెంకలక్ష్మణ్, కాస్ట్యూమ్స్ సహకారం రంగస్థల కళలశాఖ, గాయకులు, డప్పు సాయిమురళి, సాయికిరణ్, మంజునాథ్, జైపాల్, మహేందర్‌ల సహకారంతో నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడింది. ఈ ప్రదర్శనకు విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, శాఖాధిపతి డా. బిహెచ్. పద్మప్రియలు విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు.

విఎన్ఆర్ విజెఐఈటిలో ఇంజినీరింగ్ విద్యపై అతర్జాతీయ సదస్సు ప్రారంభం..

నిజాంపేట్, జనవరి 8, ప్రభాతవార్త

ప్రగతినగర్లోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ విద్య రూపాంతరణ ఇతివృత్తం ఉత్పాదక యంత్రమేధ తరంలో ఇంజినీరింగ్ విద్యలో అవసరమైన సమూలమైన మార్పులు కేంద్రంగా మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు ఐసీటీఐఈఈ 2025 బుధవారం ప్రారంభమైంది. వీఎన్ఆర్ వీజేఐఈటీతో సహా విజ్ఞానజ్యోతి ఇన్సిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (వీజేఐఎం) ఆతిథ్య సంస్థలుగా ఇండో యూనివర్సల్ కొలాబొరేషన్ ఫర్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ (ఐయూసీఈఈ) సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సు 12వ సంపుటిలో గౌరవ అతిథి, ఎబీఈటీ (యూఎస్ఏ) సీఈఓ డా. మైఖెల్ మిలిగన్, ఐయూసీఈఈ వ్యవస్థాపకులు, కార్యనిర్వహక సంచాలకులు, ఆచార్య డా. కృష్ణ వేదులతో సహా యూఎస్ఎ ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, ఫిన్లాండ్, పోర్చుగల్ తదితర దేశాల నుంచి, భారతదేశంలో పలు రాష్ట్రాల నుంచి విద్యావేత్తలు పరిశ్రమకి చెందిన నిపుణులు పాల్గొన్నారు. ఈ సదస్సు ప్రారంభోత్సవంలో వక్తలు మాట్లాడుతూ కృత్రిమమేధ వలన ఒనగూరే ప్రయోజనాలు, అనుకూల ప్రతికూల ప్రభావాలు, నేటి తరం విద్యార్థులకు అనుగుణమైన విద్యాబోధనాసరళి, సమస్యాపరిష్కర్తలుగా బాధ్యతాయుతంగా ఎదగటానికి తగిన స్థైర్యంతో యువ విద్యార్థులను తీర్చిదిద్దవలసిన అవసరం వంటి పలు అంశాలను ప్రస్తావించారు. పాఠ్యక్రమాభివృద్ధి, సాంకేతికత ద్వారా అధునాతన అభ్యసనం, మూల్యాంకన ప్రభావశీలత అంచనా, ఇంజినీరింగ్ విద్యలో పరిశోధన తదితర అంశాలపై పలు కార్యశాలలు, ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, పరిశోధన పత్ర సమర్పణ ఈ సదస్సులో భాగమయ్యాయి. సదస్సులో భాగంగా ఐయూసీఈఈ వార్షిక విద్యార్థి సమితి ఐఎస్ఎఫ్ 2025 పేరిట పలు రాష్ట్రాల విద్యార్థుల డిజైన్ థింకింగ్, ఇంజినీరింగ్ ప్రాజెక్టుల ప్రదర్శనతో సహా విద్యార్థులు, అధ్యాపకులకు ప్రత్యేక కార్యశాలలు కూడా నిర్వహించాడు. "నేను బోధిస్తున్నాను, వాళ్లు నేర్చుకుంటున్నారా? అన్న ప్రశ్న ప్రాతిపదికగా ఏర్పడిన సంస్థగా ఖయూసీఈఈ ఇంజినీరింగ్ విద్యని మరింత ప్రభావవంతమైన మాధ్యమంగా తయారు చేయటం ముఖ్యమని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను కూడా ఆతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.వై.పద్మశాయి, సంచాలకులు డా.బి.చెన్నకేశవరావు, ప్రధానాధ్యాపకులు డా.సి.డి.నాయుడు, బీజేఐఎం సంచాలకులు డా. భరతభూషణ్బంగ్, విజ్ఞానజ్యోతి సంస్థల పురోగమన సంచాలకులు డా. కోడె సంధ్య, విజ్ఞానజ్యోతి సంస్థ పూర్వాధ్యక్షులు డా.డి.ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న వక్తలు

విద్యుత్ సంస్థల్లో అక్రమ పదోన్నతులను సమీక్షించాలి

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ సంస్థల్లో అక్రమ పదోన్నతులను వెంటనే సమీక్షించాలని విద్యుత్ బిసి ఉద్యోగుల మహాసభ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభను ఖైరతాబాద్‌లోలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించారు. దీనికి మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై 2025 సంవత్సరానికి చెందిన డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాజమాన్యాలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉద్యోగుల కేటాయింపులకు సంబంధించి సుప్రీంకోర్టు ధిక్కరణ కేసును సాకుగా చూపి 2022లో వందలాది ఉద్యోగులకు షరతులతో కూడిన పదోన్నతులు కల్పించారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పదోన్నతులు షరతుల ప్రకారం సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాల్సి ఉందని అయినప్పటికీ మ

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షులు అల్లాడి గౌరి శంకర్,బాబురావ్, బాబురావ్ ముదిరాజ్, కార్యదర్శి నందికంటి రవిల సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం నుంచి కంటోన్మెంట్ ప్రజలందరికి మేలు జరుగాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న

లాలాగూడలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట,జనవరి 8 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం లాలాగూడలో లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, పి.శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, వసంత, పొన్నాల రాజు, అమర్, నర్సింగ్, ఎండి.ఇస్మయిల్, శంకర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంసిహెచ్ క్వార్టర్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలి : బిజెపి

కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేతలు నాగేశ్వర్ రెడ్డి, వి.నర్సింగ్‌రావ్,

కంటోన్మెంట్,జనవరి 8 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్‌లోని ఎంసిహెచ్ క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని తొలగించి ఈ నస్థలంలో స్థానికంగా నివాసం ఉంటున్న లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బుధవారం సికింద్రాబాద్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కె.నాగేశ్వర్ రెడ్డి, అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నేత వి.నర్సింగ్‌రావ్‌లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌లకు వినతిపత్రం అందజేసినట్లు బిజెపి నేత నర్సింగ్‌రావ్ తెలిపారు. 1969-70లో నిర్మించిన ఎంసిహెచ్ క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని కేంద్ర మంత్రి, కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగి కుటుంబానికి సహాయం

కంటోన్మెంట్,జనవరి 8 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న ఎస్‌కె.అమీన్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు. రైల్వే సిసిఎస్‌లో మెంబర్‌గా ఉన్న ఎస్.కె.అమీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం సికింద్రాబాద్ సిసిఎస్ సొసైటీ ద్వారా 5 లక్షల రూపాయల చెక్కును సొసైటీ అధ్యక్షుడు చిలుక స్వామి చేతుల మీదుగా అమీన్ భార్య రుక్సానాకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంజయ్య యాదవ్, సాగర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాజా గరీబ్ నవాబ్ దర్గాలో ఉత్సవాలు

జీఎన్‌నగర్‌లో కాజా గరీబ్ నవాబ్ దర్గాలో సందల్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ, జనవరి 8, ప్రభాతవార్త : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేజీఎన్‌నగర్‌లో కాజా గరీబ్ నవాబ్ దర్గాలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలకు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ముస్లిం సోదరులతో పాటు అన్ని మతాలకు చెందిన ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, చోటా షరీఫ్, మోయిన్ పటేల్, చాంద్ సాబ్, మహమ్మద్ నూర్‌ఖాన్, షేక్ రఫీక్, ఖదీర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమిష్టి కృషితోనే శాఖకు గుర్తింపు : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

డైరీ ఆవిష్కరిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ బండి శ్రీనివాస్, నాగరాజు, సంతోష్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: ఉద్యగుల సమిష్టి కృషితోనే శాఖకు తగిన గుర్తింపు వస్తుందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారం ఎర్రమంజిల్‌లోని జలసౌధలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (ఏటీఏఈఈ) డైరీ ,నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ నాగరాజు రాష్ట్ర కోశాధికారి సంతోష్ రెడ్డిలు ఏఈఈ ల సమస్యలను మంత్రికి వివరించగా ఆ సమస్యలను ప్రస్తావిస్తూ ప్రమోషన్స్,టిఏ బిల్స్, హెచ్ఆర్ఏ, నూతనంగా చేరిన ఏఈఈల జీతాల మొదలగు సమస్యలను జనవరి నెలలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇస్తూ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి శాఖకు మంచి గుర్తింపును తేవాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఏ సత్యనారాయణ, పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సంఘం నాయకులు టీవీ ప్రసాద్, వి ప్రకాష్, చక్రధర్ ,సమర్సేన్, మహమ్మద్ గౌస్, మహేంద్రనాథ్, ప్రవీణ్, అశోక్ రాజ్, అభినవ్, ఆంజనేయులు, విజయ్ కుమార్, సిద్ధార్థ, నాగరాజ్, మనోహర్, మల్సూర్ తదితర హాజరయ్యారు.

ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

సంజీవరెడ్డినగర్, జనవరి 8 ప్రభాతవార్త: పేద, మంద్ర తరగతి ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం అమీర్ పేట్ లోని 50 పడకల ఆసుపత్రి సంభందిత అధికారులతో మంత్రి సందర్శించారు. ఇక్కడ ఉన్న పరిస్థితులు ఎమర్జెన్సీ,గైనిక్ ,మందులు ,ల్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రోగుల ఆరోగ్యానికి నిరంతర ప్రక్రియ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. శానిటేషన్ సిబ్బంది జీతాలు రాలేదంటే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తానని చెప్పారు. గతం కంటే ఎక్కడ ఇబ్బందులు లేవన్నారు. ఫీ మెడిసిన్ ఇవ్వడానికి టాప్ ప్రయారిటీ కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు , రోగులు ,రోగుల బంధువులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌కి ప్రతి రోజూ వస్తున్న ఒపీ లు ఎన్ని , ఎమర్జెన్సీ కేసులు ఎన్ని , ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతులు ఎన్ని తదితర వాటిపై హాస్పిటల్ సుపరిండెంట్ దశరథ్ ను అడిగి తెలుసుకున్నారు.గైనకాలాజీ విభాగాన్ని పరిశీలించారు..ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు విశ్వాసం కల్పించేలా పని చేయాలని వైద్యులను సూచించిన మంత్రి..చిన్న పిల్లలకు మందులు ఇచ్చే గది ఫార్మా రూం ,ల్యాబ్ ,లను పరిశీలించారు.మెడికల్ ఒపి పరిశీలించారు.. స్వయంగా బీపీ చెకప్

అమీర్ పేట్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

చేసుకున్నారు.ఏమైనా మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు.. ఏ ఏ మందులు ఎక్కువగా వెళ్తుంటాయి అడగగా బీపీ ,షుగర్ ,ఫీవర్ , జలుబు ఎక్కువగా ప్రతి నెల వినియోగంలో ఉంటాయన్నారు.బయో మెడికల్ వెస్టేజ్ ప్రాంతాన్ని పరిశీలించారు..హాస్పిటల్ లో పని చేసే శానిటేషన్ సిబ్బందికి కొద్ది నెలలుగా జీతాలు రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే వైద్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హాస్పిటల్ సూపరిండెంట్ మహమ్మద్ రావుఫ్ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ తధితరులు ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు తధితరులు పాల్గొన్నారు.

ఆటపాటలు,నృత్యాలతో ఉర్రుతలూగించిన మిరాకే వేడుకలు

కంటోన్మెంట్,జనవరి 8 ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో ప్రతిభకనబర్చి సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని ఐ క్యాట్ ఇమేజ్ గ్రూప్ పౌండర్ చైర్మన్ కె.కుమార్, ప్యాషన్ ఆర్టిస్ట్ సౌమ్య వారనాసిసిలు పిలుపునిచ్చారు. ఎల్బీనగర్‌లోని ఐ క్యాట్ డిజైన్ అండ్ మీడియా కళాశాల ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ హరిహర కళా భవన్‌లో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ ఏట్ కల్చరల్ ఫెస్ట్ మిరాకే 2025 వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కల్చరల్ ఫెస్ట్ పలువురిని అలరించింది. ప్రముఖుల సందడి మధ్య వేడుకలు ఆదరహో అనిపించేలా కొనసాగాయి. నటి నటులు, ప్యాషన్ డిజైనర్లు, గాయకులు, సినీనటులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆటపాటలు, నృత్యాలతో ఉర్రుతలూగించారు. ఇండియన్ ప్యాషన్ ఆర్టిస్ట్, బహుబలి సంగీత గాయకురాలు సౌమ్య వారనాసి, బుల్లితెర నటుడు సాయి శ్రీపద, సూపర్ సింగర్ ఫేమ్ అఖీల్ చంద్ర, ప్రముఖ కొరియో గ్రాఫర్ భరత్ కిషోర్, ప్యాషన్ డిజైనర్ రుక్సార్ రహెమాన్‌ల మధ్య వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలు అతిధిగా వచ్చిన వారు తమ ఆటపాటలతో విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ వేడుకలు సింగింగ్ సోలో,మ్యూజిక్ ఎసోలో డ్యాన్స్,

సికింద్రాబాద్ హరిహర కళా భవన్‌లో ఐ క్యాట్ ఆధ్వర్యంలో మిరాకే వేడుకలను ప్రారంభిస్తున్న చైర్మన్ కె.కుమార్,ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.మూర్తి, సింగర్ సౌమ్య వారనాసి తదితరులు

గ్రూప్ డాన్స్,డూయట్, ప్యాషన్‌ఎషో,ఎస్టాండప్ కామిడి, మిమే గ్రూప్, 1 మీట్ రీల్, ఆర్ట్ అండ్ క్రాస్ట్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.మూర్తి నేతృత్వంలో జరిగిన వేడుకలకు నగరంలోని ఎన్.ఏ.ఎఫ్.ఏ.యు.కు చెందిన 30 డిగ్రీ, పిజీ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో మహిళా స్పెషల్ డే

బేగంబజార్,జనవరి 8ప్రభాతవార్త: అఖిల భారత పారిశ్రామిక84వ ప్రదర్శనలో భాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో మహిళా స్పెషల్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి డిజి సౌమ్యమిశ్రా ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతియేటా ఎగ్జిబిషన్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించే మహిళాడే కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో మహిళాలు పురుష్యలతో సమానంగా భాద్యతలను నిర్వహిస్తున్న ట్లు చెప్పారు.మహిళలను గౌరవించినప్పుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈకార్యమ్రంలో సొసైటి మహిళా ప్రతినిధులు సంధ్య

ఎగ్జిబిషన్ మైదానంలో డిజి సౌమ్యమిశ్రాను సన్మానించిన సొసైటి మహిళా ప్రతినిధులు

ఎన్.సుచిత్ర,ఎగ్జిబిషన్ సొసైటి కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి, నీతామిశ్రాలు వివిధ రంగాలల్లో ఉన్న మహిళా ప్రతినిధులను శాలువ కప్పి సన్మానించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి : తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: వచ్చే విద్యా సంవత్సరం నుండి బన్సీలాల్‌పేట డివిజన్‌లోని మేకలమండి ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల (హైస్కూల్)గా అప్‌గ్రేడ్ చేయించేందుకు కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. బుధవారం మేకలమండి పాఠశాలలో 1.80 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీప్లస్ 2 విధానంలో 16 తరగతి గదుల నిర్మాణం చేపట్టగా, పనులు ముగింపు దశకు చేరుకున్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుతం 7 వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 614 మంది విద్యార్థులు ఉన్నారని, హై స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, అందుకు సహకరించాలని, అదనంగా మరో 6 తరగతి గదులు మంజూరు చేయించాలని స్కూల్ డెవెలప్మెంట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్‌కు విద్య ఎంతో ప్రధానమని, వారికి బంగారు భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతోనే స్కూల్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల ను హైస్కూల్ గా అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, డీసీ సమ్మయ్య, డిప్యూటీ డీఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు స్వరూప, మల్లిఖార్జున్ రెడ్డి, స్కూల్ డెవెలప్మెంట్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శేషగిరిరావు, నర్సింగ్ రావు, రాజు, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : చెరుకుల ఉదయ్ కుమార్

మెహిదీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు చెరుకుల ఉదయ్ కుమార్ ఆరోపించారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.కామారెడ్డి బహిరగసభలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గోల్కొండ మండల తహశిల్దార్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరుకుల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు బీసీలకు 42 శాంతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన నేటికీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లో రూ.20 వేల కోట్లను కేటాయిస్తామన్న హామీ కూడా నీటి మూటగానే మారిందన్నారు. కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను

గోల్కొండ తహశిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు.

అమలు చేయకుంటే బిజెపి పార్టీ బీసీల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దేవర వంశీ, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి, ఓబిసి మోస గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు ముకేశ్ సాగర్, ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింగరావు, బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు సందేశ్ యాదవ, ఓబీసీ మోర్చా కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ సుధాకర్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ కమిటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వెంకటపాపయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల మీదుగా క్యాలండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాందాస్

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

గౌడ్, నరసింహులు, సత్యంరావు, మహీందర్ రావు, నాగేశ్వరరావు, జనార్దన్ రావు, జీవన్ రెడ్డి, వెంకటస్వామి గౌడ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తాం

-నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి

నిజాంపేట్, జనవరి 8, ప్రభాతవార్త మార్చి8 వ తేదీన ట్రస్ట్ పదవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వివిధ రంగాలకు చెందిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తున్నామని ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మీ (రాధ) తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జె.శ్రీదేవి, ఎం. పద్మ, మీరా బాయి, పి. శశికళ, సరిత, విజయశ్రీ, అనిత, పుష్పవల్లి, దీప్తి, రాధిక, అనంతలక్ష్మీ పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **Shaik Seenamma** D/o Shaik Basha W/o Babu Saheb R/o 1-1-58/9/405, Srinath Residential Complex, Kalasiguda, Sarojini Devi Road, Secunderabad, Hyderabad, Telangana-500003, declare that my name has been wrongly mentioned as S K Seenamma in my Board of Secondary Education, my correct name is **Shaik Seenamma.**
(Ro.No.37625)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నం.21/SE/KPZ/GHMC/2024-25, తేదీ: 08.01.2025
నిట్ నం.21/SE/KPZ/GHMC/2024-25, తేదీ: 08.01.2025, పని పేరు: సిసి రోడ్లు, అంచనా మొత్తం/ECV: (రూ.లక్షలలో): 119.00 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ & సమయం: 09.01.2025 ఉ.11.00 గం. మరియు 23.01.2025 ఉ.11.00 గం. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నం.SE/KPZ, GHMC 9989930363.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్‌పల్లి జోన్, GHMC
DIPR.No.8850-PP/CL/Advt/1/2024-25, తేదీ: 08.01.2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS, AT : HYDERABAD ABR.CF.M.HYD.NO. 565 OF 2024
Between:
M/s. Margadarsi Chit Fund Private Limited Chikkadpally Branch, Represented by its Foreman/Branch Manager. ...Disputant
and
Mrs. Saraswathi Gogireddy & 5 Others. ...Opponents
To
1. Mrs. Saraswathi Gogireddy W/o. Pasumarthi Rajendra Prasad, DOB: 02/07/1986, W/as Senior Softwarer Engineer, Emp.Code: 63740. Zensar Technologies Limited, 8th & 9th Floor, Block No.3, DLF Cyber City, Gachibowli. Hyderabad-500032. R/o. Flat No.301. P.No.15,16,17, Apple Ridge Apartments, Ambedkar Nagar Colony, Hafeezpet, Miyapur, Ranga Reddy Dist-500049.
2. Mr. Pasumarthi Rajendra Prasad, S/o. Pasumarthi Poorna Chandra Rao, DOB: 12/05/1987. Occ: Partner, M/s. A.R. Corporates, (Mfg & Supply Uniforms) D.No.8-2-13/1, Reliance Smart Bazar Back side, Pratap Nagar Colony, Sri Nagar Colony Road. Hyderabad-500082. R/o. Flat No.301. P.No.15,16,17, Apple Ridge Apartments, Ambedkar Nagar, Colony, Hafeezpet, Miyapur, R.R.Dist-500049.
3. Mrs. Pasumarthi Priyanka W/o. Pasumarthi Avinash. DOB: 18/12/1987, W/as: Sales Manager, Hi in Concepts Private Limited, D.No. 8-2-293/82/A/163, Plot No.163, Road No.13A, Jubilee Hills, Hyderabad-500033. R/o. Flat No.102, P.No.15,16,17, Apple Ridge Apartments, Ambedkar Nagar Colony, Hafeezpet, Miyapur, R.R.Dist-500049.
4. Mr. Pasumarthi Avinash S/o.Pasumarthi Poorna Chandra Rao, DOB:26/08/1988. Occ: Partner, M/s. A.R. Corporates, (MFG & Supply of Uniforms) D.No.8-2-13/1, Reliance Smart Bazar, Backside Pratap Nagar Colony, Srinagar colony Road. Hyderabad-500082. R/o. Flat No.102, PNO.15,16,17, Apple Ridge Apartments, Ambedkar Nagar Colony. Hafeezpet, Miyapur, Ranga Reddy Dist-500049
5. Mr. Sanke Suresh S/o. Sanke Polaiah, DOB: 15/06/1989. W/as: Senior Developer, Emp. Code:0234, Agility E-Services Pvt Limited. 6th & 7th Floor, Navayuga Vizo, Near Quite Lands, Gachibowli. Hyderabad-500008. R/o. Flat No.301, Plot No. 24/A & B, 25/A & B, SLG Paradise Apartment, HMT Swarnapuri Colony, Street No.19, Ameenpur (M) Sanga Reddy Dist-502032.
6. Mr. Kasam Santosh Kumar S/o. Kasam Ram Chandraiah, DOB: 20/08/1984. Occ: Prop. M/s. Devi Chandra Kirana and General Store, Shop No.2-4-30/1, Near Vegetable Market, Uppal, Medchal-Malkajgiri Dist-500039. R/o. H.No. 2-129/3. Vijayapuri Colony. Near Balaji Nursing Home, Uppal, Medchal-Malkajgiri Dist-500039.
Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.2,45,926/-** (Rupees Two Lakhs Forty Five Thousand Nine Hundred Twenty Six Only) and the same is posted to **21/01/2025** for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, Red Hills at Hyderabad at 11.00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- FOREMAN/BRANCH MANAGER CHIKKADPALLY BRANCH

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS, AT : HYDERABAD ABR.CF.M.HYD.NO. 631 OF 2024
Between:
M/s. Margadarsi Chit Fund Private Limited Chikkadpally Branch, Represented by its Foreman/Branch Manager. ...Disputant
and
M/S. Laxmi Traders Rep by its Prop. Mr. Mukesh Chowdary & 6 Others ...Opponents
To
01. M/s. Laxmi Traders Rep by Its Prop. Mr Mukesh Chowdary S/o.Laburam, DOB: 18/06/1987, Situated at Sy.No.236, # 07-001/236/01/N, J.K.Nagar, Subagh Nagar, Main Road, Jeedimetla (V) Quthullapur (M) Medchal-Malkajgiri Dist-500055.
02. Mr. Nayakam Sampath S/o. Nayakam Siddaiah, DOB: 26/06/1979, Occ:Prop, M/s. Sri Sravani Mess, R/o. Plot No.12 & 13, Durga Estates, Suchitra to Quthbullapur Road, Opp: Swaroopa Hospital, Medchal-Malkajgiri Dist-500055.
03. Mr. Om Prakash Solanki S/o. Dagla Ramji, DOB:18/08/1979, Occ:Prop. M/s. Solanki Jewellers & Pawn Brokers, H.NO.10-1-81,

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి : కార్పొరేటర్

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: గర్భిణులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. రామకృష్ణ మఠ్ అనుబంధ సంస్థ ఆర్య జనని స్వచ్ఛంద సంస్థ చేపట్టిన గర్భిణీ స్త్రీల సంక్షేమం కార్యక్రమంలో భాగంగా సైదాబాద్ మూడుగుళ్ల వద్ద ఉన్న అంగన్‌వాడి సెంటర్‌లో గర్భిణి మహిళలకు పౌష్టికాహారం, వ్యాయామం, ధ్యానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమమే కుటుంబ సంక్షేమమని అన్నారు. అనంతరం డ్రై ఫ్రూట్స్ లడ్డూలు, పండ్లను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ పావని, విజయ పాల్గొన్నారు.

సమాజానికి తమ వంతు సేవలు అందిస్తాం

విద్యార్థులకు దుప్పట్లను అందజేస్తున్న హయత్ హుస్సేన్ హబీబ్ తదితరులు

మలక్ పేట ,జనవరి 8, ప్రభాతవార్త: సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు, కేఎసిఆర్ సేవాదళం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్ పేర్కొన్నారు. అక్బర్ బాగ్ లోని ఉజాలేష రెసిడెన్షియల్ మదర్సాలో హయత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు, అనాథ విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నాయక్ అలీ, నాయకులు ఆరిఫ్, సనా ఉల్లా ఖాన్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

తుర్కయంజాల్ జనవరి 8 ప్రభాతవార్త : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్‌లో మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి , మల్ రెడ్డి యాది రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రెడ్డి, తమ కుటుంబ సమేతంగా తొర్రూరు గ్రామంలోని స్మృతి ఘాట్‌ను సందర్శించి మల్ రెడ్డి బాల్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను మరువలేనివని మీ అంకితభావంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి. మీ శ్రమ వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారు. వీరు చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, తుర్కయంజాల్ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య ,మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మేతరి అనురాధ దర్శన్, నక్క శివలింగం గౌడ్, సోలిపురం రామ కృష్ణారెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

మలక్ పేట, జనవరి 8, ప్రభాతవార్త : వేగవంతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చాదర్ ఘాట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. చాదర్ ఘాట్ లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజంపుర డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు అబ్రార్, నాయకులు సైఫుద్దీన్ షఫీ, ఆలీం, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఎమ్మార్పీఎస్

డప్పులతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు బొర్ర రవి తదితరులు

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వచ్చే నెల ఫిబ్రవరి 7వ తేదీన ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవికుమార్ మాదిగ కోరారు. వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమ ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ కళాకారుల బృందం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా బొర్ర రవితో పాటు పలువురు నాయకులు డప్పులు చేతపట్టి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా హాజరైన వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు మస్కూరు సుధాకర్, డికె నర్సింహ, జనార్ధన్, చిత్రం గణేష్‌లతో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన : ఎసిసి చక్రపాణి

ఉప్పల్, జనవరి 8 ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నీల్‌గోటే ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మేడిపల్లి పోలీసులు, నార్కొటిక్స్ విభాగం, షీటీమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎసిపి ఎస్.చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డ్రగ్స్ మహమ్మారి విద్యార్థుల జీవితాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుందని, ఎట్టి పరిస్థితులలో డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, ఎప్పటికప్పుడు టెక్నాలజీని వినియోగించుకుని సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిస కావద్దని, లెక్చరర్స్, పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలకు అత్యాశ, అమాయకత్వం కూడా కారణమవుతుందని, డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ సమాజంలో

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మల్కాజిగిరి ఎసిపి ఎస్.చక్రపాణి, సిఐ గోవిందరెడ్డి తదితరులు

మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఐటి కళాశాల ప్రిన్సిపల్ శ్యాంసుందర్, నార్కోటిక్స్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, రాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం కేటాయింపు

-మల్కాజిగిరి ఎమ్మెల్యే చొరవతో తీరిన విద్యార్థుల కష్టాలు

నేరేడ్‌మెట్, జనవరి 8 ప్రభాతవార్త : మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వాజ్ పేయ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల సొంత భవనం కొరకు ఎదుర్కొంటున్న సమస్యను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిష్కరించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ బండి రాజు ఆనందం వ్యక్తం చేశారు. కొన్ని యేళ్లుగా కళాశాల విద్యార్థులు సొంత భవనం లేక ఎన్నో ఇబ్బందులకు గురవడం జరిగిందన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన దిశా కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవనం కొరకు కలెక్టర్ తో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చర్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొరకు కేటాయించాలని ఆయన కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. సమస్యను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొరకు ఆ స్థలాన్ని కేటాయించినట్లు ఆర్డర్ ఇవ్వడం జరిగింది అన్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డికి పాలాభిషేకం ఎన్నో సంవత్సరాలుగా మల్కాజిగిరి ప్రభుత్వం డిగ్రీ

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఆ సమస్యను పరిష్కరించి సొంత భవనం కేటాయించడంలో ప్రభుత్వం, అధికారులతో చర్చించి కీలక పాత్ర వహించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపల్ బండి రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 2000 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. సొంత భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల కష్టాలు తీరాయన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, టిఆర్ఎస్వి నాయకులు రామచర్ల నర్సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ డివిజన్‌లో జోనల్ కమిషనర్ విస్తృత పర్యటన

ఉప్పల్, జనవరి 8 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ డివిజన్‌లోని సూర్య నగర్, లక్ష్మారెడ్డికాలనీ, సాయిబాబాకాలనీ, సాయిరాంకాలనీ, రామంతాపూర్ శ్రీరమణపురం, టివికాలనీలో తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిసి అంజనేయులు, పలువురు కాలనీ నేతలతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. నియోజకవర్గానికి రూ.35 కోట్లు కేటాయించాలని గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తిని కోరినట్లు తెలిపారు. కాలనీలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని, కొత్త రోడ్లు వేయాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ హరిలాల్, ఎఇ మౌనిక, స్థానిక నేతలు దుబ్బ

ఉప్పల్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్‌పాటిల్ తదితరులు

నరసింహారెడ్డి, అశోక్‌కుమార్‌గౌడ్, కాలనీ నేతలు జెట్ట సుధాకర్, బజారు పాండు, ప్రసాద్, బాకారం లక్ష్మణ్, దేవిరెడ్డి,లింగంపల్లి రామకృష్ణ, రత్నం, రఘుపతిరెడ్డి, రాకేష్‌రెడ్డి, తెల్కల మోహన్‌రెడ్డి, డా.లింగరాజు, శ్రీనివాస్, సీతారామరాజు, ప్రొ.శ్రీనివాస్, ఎస్ఎస్ శేఖర్‌సింగ్, రాంబాబు, లక్ష్మినర్సయ్య, పోచయ్య, లుకాస్, సత్తిరెడ్డి, సుధాకర్, రాములు, సురేష్, నాగేశ్వర్‌రావు, సందీప్, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్, బ్రహ్మం పాల్గొన్నారు.

జిల్లెలగూడలో ఉత్తర ద్వార వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర ద్వారం ఉన్న అరుదైన పురాతన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ గ్రామంలోనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినానికి ముస్తాబు అవుతున్నది. స్వామి వారు స్వయంభుగా వెలసిన వందల సంవత్సరాల చరిత్ర గల ఈ ప్రాచీన దేవాలయంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి పర్వదిన పూజలతో పాటు భోగి పండుగ రోజున శ్రీ గోదా రంగనాథుల కళ్యాణోత్సవం అదే విధంగా ఏప్రిల్/మే నెలల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు. అయితే ఉత్తర ద్వారం ఉన్న అరుదైన ఈ దేవాలయానికి ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో భక్తులు పోటెత్తి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతున్నది. చాలా మంత్రి ప్రముఖులు సైతం ఈ ఆలయాన్ని సందర్శించి వైకుంఠ ఏకాదశి రోజు శ్రీమన్నారాయణుడిని దర్శించుకోవడం జరిగింది. అయితే ఈ నెల 10వ తేదీ శుక్రవారం రోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సైంచర్ ఆదేశాల మేరకు దేవాలయ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారిలు ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరుగుతున్న

జిల్లెలగూడ శ్రీవారి ఆలయ ఆవరణలో భక్తుల క్యూలైన్ల కోసం చేసిన ఏర్పాట్లు

పనులను పర్యవేక్షించారు. వేలాది మంది భక్తులు ఆలయానికి రానున్న సందర్భంగా ఆలయ ఆవరణలో కర్రలతో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. పర్వదినం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసే క్రమంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు.

వేకువ జామున 5 గంటల నుండే శ్రీమన్నారయణుడి దర్శనం: ఇఓ

కాగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం 5 గంటల నుండే ఉత్తర ద్వారం నుండి శ్రీమన్నారయణుడి దర్శనాలను ప్రారంభిస్తామని ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉత్తర ద్వారం తెరవగానే లోపల గుర్భగుడి ధ్వజస్థంభం ఆవరణలో ఉత్తర అభిముఖాన శ్రీమన్నారయణుడు కొలువు దీరే మండపాన్ని ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పా ట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని శ్రీమన్నారయణుడి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

సబితా ఇంద్రారెడ్డిని కలిసిన ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు

పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలను ఆవిష్కరిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: ఐసిడిఎస్‌కు సంబంధించిన పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలను బుధవారం మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ విభాగం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం, హయత్‌నగర్‌లకు సంబంధించిన సిడిపిఓలు శాంతిశ్రీ, రేణుకల ఆధ్వర్యంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్లు శ్రీనగర్‌లోని సబితారెడ్డి నివాసానికి తరలివెళ్ళి ఆమెను కలిసారు. ఈ సందర్భంగా వారు ఆమె చేతుల మీదుగా పూర్వ ప్రాథమిక విద్య పాఠ్య పుస్తకాలను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఐడిడిఎస్ సూపర్‌వైజర్లు ఇందిర, బిక్షపమ్మ, శ్రీదేవి, శ్రీలత, జ్ఞానకుమారిలు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి బిష్టిబొమ్మ దగ్ధం

మన్సూరాబాద్ , జనవరి 7 ప్రభాతవార్త : నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను ఎల్బీ నగర్ లో బీజేపీ శ్రేణులు దగ్ధం చేశారు . ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడిందని పార్టీల పెద్దలు ఏదైనా తప్పుడు మాటలు మాట్లాడితే ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిజేసే విధంగా చేయాలి తప్పా.. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు గుండాల మాదిరిగా బిజెపి ఆఫీసు లోకి వచ్చి దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఇప్పటికైనా మీ సంస్కృతి మారకపోతే మేము తీసుకునే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహా రెడ్డి ,నాయికోటి పవన్ కుమార్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ ,జక్కిడి ప్రభాకర్ రెడ్డి, అంజాన్ కుమార్ గౌడ్ , నాంపల్లి రామేశ్వర్ , కలంశెట్టి లయ , నూతి శ్రీనివాస్ , కృష్ణం రాజు పాల్గొన్నారు.

లక్ష్మి గణపతి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనానికి ఏర్పాట్లు

ఆలయ కమిటీ సభ్యులు

వనస్థలిపురం జనవరి8,ప్రభాతవార్త : వనస్థలిపురంలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉత్తర ద్వారా దర్శనము నకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బి.అశోక్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రభాకర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అంగరంగ వైభవంగా, చూడ చక్కనైన మండపాలు,సప్త ద్వారాల ఏర్పాట్లు, ఉచిత లడ్డు ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఘనంగా నిర్వహుస్తున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు లక్మారావు,కంచి కృష్ణమోహన్, మిట్ట రామ్మోహన్,ఎల్.బాలేశ్వర్,సురేష్,బ్రహ్మచారి, రజనీ సులోచన తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న హెచ్ఎంటీనగర్ కాలనీ వాసులు

నాచారం, జనవరి 8 ప్రభాతవార్త: నాచారం డివిజన్ హెచ్ఎంటి నగర్ కాలనీలోని కొన్ని వీధుల్లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి పెద్ద సైజు పైప్ లైన్ డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ హెచ్ఎంటి నగర్ కాలనీ వెల్ఫేర్ సభ్యులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ శాంతి సాయిజన్‌కు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా హెచ్ఎంటి కాలనీలోని కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణము కూడా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ సభ్యులు కోటేశ్వరరావు, కిరణ్,సతీష్, రాజిరెడ్డి, నర్సింగరావు, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, రామరాజు, నిర్మల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్ సేవాదళ్ అధ్యక్షుడిగా సయ్యద్‌యూసుఫ్

సయ్యద్‌యూసుఫ్ నియామక పత్రం అందజేస్తున్న మిద్దెల జితేందర్

ఎల్.బి.నగర్, జనవరి 8 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కొత్తపేట డివిజన్ అధ్యక్షునిగా సయ్యద్‌యూసుఫ్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు కుకుడాల ప్రశాంత్‌రెడ్డి నియమించగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ బుధవారం సయ్యద్ యూసుఫ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్‌యూసుఫ్ మాట్లాడుతూ కొత్తపేట డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సేవా బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, ఎల్బీనగర్ అధ్యక్షుడు కుకుడాల ప్రశాంత్‌రెడ్డి సలహాలు సూచనలతో కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు.

అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జనవరి 8 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున పి.రామారెడ్డి, టీ.సుజాత, పద్మ, సంతోషిరెడ్డిల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలు వేసిన పలు రకాల ముగ్గులను పరిశీలించారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కాలనీ ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సబ్యులు క్రిష్ణమూర్తి, ప్రభాకర్, కనుకయ్య, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, నిరంకి రవి, నాయకులు మంచి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ అభివృద్ధికి నిధులు మంజూరి చేయాలి : చింతల

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సురేందర్ యాదవ్

ఎల్.బి.నగర్, జనవరి 8 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ పరిధిలోని కాలనీలో అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని బుధవారం కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధిదీపాలు, రోడ్లు, పార్కుల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ను కోరామన్నారు. డివిజన్ అభివృద్ధికి సహకరించాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు వస్పరి మల్లేష్ కురుమ తదితరులు పాల్గొన్నార